మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర సంపుటి : 08 సంచిక : 150 శుక్రవారం 21 - 11 - 2025 పేజీలు: 8 వెల: 4

## మావోయిస్టు అగ్రనేతల అదుపు ఆరోపణలపై హైకోర్టులో పిటిషన్




2లో..

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి





**- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

మనగళం, కర్నూలు సిటీ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, నేటి యువత వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ అప్పటి నాయకులు ఎంతో ముందు చూపుతో యువతకు విద్యతో పాటు, విజ్ఞానాన్ని అందించేందుకు గ్రంథాలయాలు ఏర్పాటు చేశారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలలో అవసరమైన పుస్తకాలతో, ఈనాటి యువతకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కలిగి ఉన్నాయన్నారు. ముఖ్యంగా గ్రంథాలయాలలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటుతో కాలానుగుణంగా విద్యార్థులు, యువత ప్రపంచంలో ఎక్కడ ఏమేమి జరుగుతున్నది వెంటనే తెలుసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీని ద్వారా వారికి విద్యతో పాటు పోటీ పరీక్షల్లో కూడా రాణించడానికి ఎంతగానో అవకాశం ఏర్పడిందని టీజీ వెంకటేష్ తెలిపారు. తాను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టు గుర్తు చేశారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజల నుంచి వచ్చే పన్నులతోనే కాకుండా ప్రభుత్వాలు కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత కేంద్ర గ్రంథాలయం పూర్తిగా పాతబడిందని, దీని స్థానంలో కొత్తది నిర్మించడానికి అధికారులు నడుము బిగించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి టీజీ భరత్ సహకారం తీసుకుని ఇప్పటి అవసరాలకు అనుగుణంగా కొత్త భవనం నిర్మాణం చేపట్టాలని టీజీ వెంకటేష్ కోరారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంస పత్రాలు బహుమతులను టీజీ వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్లు చంద్రశేఖర్ కల్కూరా, కేజీ గంగాధర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.



## బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

- 10వ సారి సీఎం కుర్చీలో నితీశ్ కుమార్
- ఇద్దరు డిప్యూటీ సీఎంల ప్రమాణం
- ఎన్డీయేకు 202 స్థానాలతో భారీ మెజారిటీ

మన గళం, పాట్నా : బీహార్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ పదవీ ప్రమాణం చేస్తూ మరోసారి చరిత్ర సృష్టించారు. పాట్నా గాంధీ మైదాన్‌లో రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ నితీశ్ కుమార్‌కు ముఖ్యమంత్రి పదవీ ప్రమాణం చేయిం చారు. దీతో ఆయన పదోసారి బీహార్

2 లో..

## వివిధ రాష్ట్రాల నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు



మన గళం, పట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుంచి హాజరైన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలతో చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రమాణ స్వీకార వేదిక వద్ద ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి

2 లో..



## 'గుండ్రేవుల'గళం వినిపిద్దాం

- 24, 25 తేదీల్లో 48 గంటల జల సమర దీక్ష
- అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు ఆహ్వానం
- కర్నూలుకు తాగునీరు, రైతులకు సాగునీరుకు గుండ్రేవులే ఏకైక పరిష్కారం
- కర్నూలు ప్రగతి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష

మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు, కర్నూలు నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో 10 లక్షల మందికి తాగునీరు అందించే గుండ్రేవుల ప్రాజెక్టు గళం గట్టిగా వినిపిద్దామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. గురువారం ఆయన నగరంలోని కృష్ణ నగర్ రవీంద్ర కళాశాలలో అధినేత పుల్లయ్య, ప్రముఖ మేధావి రహమాన్‌తో కలిసి జల సమర దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ కర్నూలు నగర తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, జిల్లా రైతులకు తాగునీరు అందించే సామర్థ్యం ఉన్న గుండ్రేవుల ప్రాజెక్టును వెంటనే నిర్మించాలనే డిమాండ్‌తో ఈ నెల 24, 25వ తేదీల్లో 'జల సమర దీక్ష' పేరుతో ధర్నా చౌక్ వద్ద 48 గంటల నిరవధిక దీక్ష చేపడుతున్నట్లు వెల్లడించారు. మన ప్రాంతంలో కరువు నివారణకు, యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు ఈ ప్రాజెక్టును నాంది పలుకుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో అవసరమైన భూమి ఉందని, దాంతోపాటు నీళ్లు కూడా ఎంతో అవసరం అన్నారు. నీళ్లు పుష్కలం గా లభించాలంటే

2 లో..

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావాలి
- నంద్యాల పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి




మనగళం, నంద్యాల : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ... అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగిం చుకోకపోవడంతో వందల కోట్లు వెనక్కి వెళ్ళిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయి సక్రమంగా సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ఏఏ శాఖలకు ఏమేమి నిధులు అవసరమో అందుకు సంబంధించిన నివేదిక తయారు చేసి తమకు పంపాలని

2 లో..

## గవర్నర్-రాష్ట్రపతి అధికారాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



### బిల్లులను నిరవధికంగా నిలిపే అధికారం లేదని స్పష్టం

మన గళం, న్యూఢిల్లీ : రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు, రాష్ట్రపతి తీసుకోవాల్సిన నిర్ణయాల గురించి నెలకొన్న వివాదానికి సుప్రీంకోర్టు గురువారం స్పష్టమైన దిశ నిర్దేశం చేసింది. ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

2 లో..

# ఆరోగ్య ప్రదాత

- అత్యవసర వేళల్లో అవసర వైద్యనిపుణుడు
- సేవలు అమోఘం ఫీజు నామమాత్రం
- ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తోన్న అభయ ప్రదాత
- రోగుల మది మె(న)చ్చిన డాక్టర్ ఫీజు కేవలం రూ.50లే..
- సమాజ సేవలో తరించాలని యువతకు సూచిస్తున్న దిశా నిర్ధేశకుడు

8లో..



## మేథో ఉగ్రవాదులే అత్యంత ప్రమాదకరం

### సుప్రీంకోర్టులో ఢిల్లీ పోలీసుల కీలక వాదనలు



మన గళం, న్యూఢిల్లీ : భూమిపై పనిచేసే ఉగ్రవాదుల కంటే వారిని ప్రేరేపించి దారితీస్తున్న మేథో ఉగ్రవాదులే దేశానికి అత్యంత ప్రమాదకరమని ఢిల్లీ పోలీసులు సుప్రీంకోర్టుకు తెలిపారు. 2020లో జరిగిన ఢిల్లీ

2 లో..

# బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు



ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అరుదైన రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్ చౌదరి, కుమార్ సిన్హాలు డిప్యూటీ ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీకి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖ నాయకులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తదితర ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే గట్టి విజయం సాధించింది. మొత్తం 243 స్థానాల్లో 202 స్థానాలు కూటమి ఖాతాలోకి వెళ్లాయి. బీజేపీ 89, జేడీయూ 85 స్థానాలు గెలుచుకోగా, మిత్రపక్షాలైన ఎల్‌జేపీ (రామ్ విలాస్) 19, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎస్పీ 4 స్థానాలు దక్కించుకున్నాయి. ఈ విజయంతో ఎన్డీయే బీహార్‌లో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగా, నితీశ్ కుమార్ దశమసారి సీఎం పదవిని చేపట్టడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చనీయాంశంగా మారింది.

# వివిధ రాష్ట్రాల నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్, కేంద్ర మంత్రి అర్జున్ రాం మేఘావాల్, బీజేపీ సీనియర్ నేత రవి శంకర్ ప్రసాద్‌తో చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. బీహార్ బీజేపీ, జేడీయూకు చెందిన పలువురు ప్రముఖ నేతలూ సీఎం చంద్రబాబును కలుసుకున్నారు. కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ కూడా హాజరై, జాతీయ నాయకులతో పలకరించారు. బీహార్ రాజకీయ వాతావరణం, జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రత్యేక ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

### మావోయిస్టు అగ్రనేతల అదుపు

# ఆరోపణలపై హైకోర్టులో పిటిషన్




మన గళం, అమరావతి : మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిని పోలీసులు నవంబర్ 18ననే గుప్త నిర్బంధంలోకి తీసుకున్నారన్న ఆరోపణలతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలైన పిటిషన్ పెద్ద చర్చకు దారితీసింది. తెలంగాణకు చెందిన గంగాధర్ అనే వ్యక్తి పిటిషన్ వేసి, ఈ ఇద్దరు ఎక్కడ ఉన్నారో వెల్లడించాలని, వారిని కోర్టులో ప్రవేశపెట్టాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై రేపు ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఒకవైపు ఏపీ–ఒడిశా సరిహద్దు (ఏవోబీ) అడవి ప్రాంతంలో భద్రతా బలగాలు ముమ్మరంగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ పిటిషన్ రావడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఇటీవల దండకారణ్యంలో అగ్ర నేత హిడ్మా, ఆయన భార్యతో పాటు పలువురు మావోయిస్టుల్ని భద్రతా బలగాలు మట్టుబెట్టడం కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' వేగాన్ని మరింత పెంచింది. మావోయిస్టుల ప్రాబల్యాన్ని పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు సమన్వయంతో కూంబింగ్ చర్యలు ముందుకు సాగుతున్నాయి. ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న అఖిల భారత డీజీపీల సమావేశం నాటికి ఏవోబీ ప్రాంతంలోని మావోయిస్టు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఎస్ఐబీ కూడా మావోయిస్టు అగ్రనేతలను లొంగదీసుకునే దిశగా ప్రత్యేక వ్యూహాలతో పని చేస్తోంది. ఈ పరిస్థితుల్లో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డులు ఇప్పటికే పోలీసుల అదుపులో ఉన్నారన్న ఆరోపణలు వెలుగులోకి రావడం దర్యాప్తు పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. హైకోర్టు రేపటి విచారణ తరువాత ఈ వ్యవహారంపై స్పష్టత వెలువడే అవకాశముంది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అధికారులకు సూచించారు. ముఖ్యంగా విద్యాశాఖలో మరమ్మతులకు గురైన భవన నిర్మాణాల కొరకు మంజూరైన నిధులను వినియోగించుకోవాలన్నారు. తరగతి గదులు మరమ్మతులకు గురి కావడంతో వర్షాకాలం వచ్చినప్పుడు పిల్లలు పాఠశాలలకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను తరగతి గదుల నిర్మాణాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన 60 శాతం వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు నష్టం లేకుండా లాభం చేకూరే విధంగా పనులు చేస్తూ రైతులను ప్రోత్సహించాలన్నారు. కొన్నిచోట్ల జాతీయ రహదారులు మరమ్మతరోకు గురై వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కరించేందుకు నేషనల్ హైవే అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. జిల్లాలో రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం 10,600 సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా భూసాంద్రత ఎంత మేరకు ఉందో అని తెలుసుకోవడానికి ఉన్న భూసార పరీక్షలు కేంద్రాలకు సంబంధించి జిల్లాలో 56 మినీ ల్యాబ్స్, 2 స్టాటిక్ ల్యాబ్స్ ఉన్నాయని కానీ జిల్లాలో కేవలం ఒక్క భూసార పరీక్ష కేంద్రం మాత్రమే వినియోగం ఉందన్నారు. అలా కాకుండా మిగతా భూసార పరీక్ష కేంద్రాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకు సంబంధించిన నగదును కూడా పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఎంపి ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి బ్రూసెల్లోసిస్ వాక్సినేషన్ ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లాలో 5.20 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కోసం ఈ–కెవైసి చేయడం జరిగిందని, కానీ కేవలం 37 వేలు మాత్రమే ఫిజికల్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని పెండింగ్ ఉన్న కార్డులు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విలేజ్ హెల్త్ క్లినిక్స్ కు సంబంధించి 230 విలేజ్ హెల్త్ క్లినిక్స్ బాడుగ భవనాల్లో ఉన్నాయని ముఖ్యంగా నందికొట్కూరు మండలం, కడుమూరు గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ సరిగ్గా లేపోవడం వల్ల ఎంపి ల్యాండ్స్ క్రింద ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. యూపీహెచ్సిలు కొత్తగా గ్రామీణ ప్రాంతానికి 8, అర్బన్ ప్రాంతానికి 3 మంజూరు చేయడం జరిగిందని, అందుకు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి ముఖ్యంగా నందికొట్కూరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడలు లేవని, అందుకు సంబంధించి వివరాలు అందజేయాలని సంబంధిత అధికారిని ఎంపీ ఆదేశించారు. అంతేకాకుండా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కాలర్షిప్ లు ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్షా ప్రోత్సాహన్ క్రింద 80 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. తాగు నీటి సరఫరాకు సంబంధించి ఆర్ఓ ప్లాంట్ల మంజూరు చేయడం, కానీ కొన్ని చోట్ల బోర్, విద్యుత్ కనెక్షన్లు ఉండడం లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఎంపి ఆదేశించారు. రహదారి పనులకు సంబంధించి నాణ్యతతో పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను దిశా కమిటీ ఛైర్మన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల అమలును పటిష్టవంతంగా చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రైతులు భూసార పరీక్షలు చేయించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఎలాంటి పంటలు వేసుకోవాలన్న అంశాలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. భూసార పరీక్ష కేంద్రాలకు సంబంధించి నంద్యాలలో మాత్రమే పని చేయడం జరుగుతోందని, పనిచేయని వాటికి ప్రతిపాదనలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్ బీవై) అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుండి రైతులకు ఆర్థిక సహాయం జరుగుతోందన్నారు. జిల్లాలో దిగుబడి ఆధారిత 10 పంటలు, వాతావరణ ఆధారిత 4 పంటలు వేయడం జరుగుతోందన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్ లో పంట బీమా పండించే పంటలకు తప్పనిసరిగా పంట బీమా కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 57,392 పాడిపశువులు రైతుల వద్ద ఉన్నాయని, వాటిని పెంచడానికి పశువులు లేని వారికి పశువులు ఇచ్చి ప్రోత్సహించామని కలెక్టర్ తెలిపారు. జలకనూరు రిజర్వాయర్ నుండి ఎటువంటి అనుమతలు లేకుండా విద్యుత్ కనెక్షన్ల ద్వారా నీటిని తీసుకుంటున్నారని, అలాంటి కనెక్షన్లు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. కుందూ నది పాతవంతెన పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు బీటీ రోడ్డు, ఇరువైపులా రైలింగ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు చేపట్టడం జరిగిందని అందుకు సంబంధించిన నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ 340సి కు సంబంధించిన పనులు నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా అండర్ పాత్ నిర్మాణాలు చాలా దూరంగా వేయడం ద్వారా గ్రామస్థులు రోడ్డు దాటడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ (జేఎంవీపీ) జిల్లాను పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలని, శ్రీశైలానికి వెళ్లడానికి సింగిల్ రోడ్డు మార్గం ఉండడం వల్ల అక్కడికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుందన్నారు. అలా కాకుండా జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ (జేఎంవీపీ)ద్వారా సంగమేశ్వరం నుండి శ్రీశైలం వరకు బోటు మార్గం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకపరంగా చాలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని దిశా కమిటీ ఛైర్మన్ వివరించారు.

# 'గుండ్రేవుల'గళం వినిపిద్దాం

గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించి తీరాల్సిందేనని శ్రీహర్ష స్పష్టం చేశారు. కాబట్టి గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించి, జిల్లా నలుమూలల నుంచి తరలి రావాలని పిలుపునిచ్చారు. 24న ఉదయం 9 గంటలకు రాజ్ విహార్ బస్టాండ్ నుండి ధర్నా చౌక్ వరకు రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, పార్టీలకతీతంగా నాయకులను, ప్రజా సంఘాలను, విద్యార్థి నాయకులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అక్కడి పాలకులు కొత్తగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఇక్కడి పాలకుల్లో కూడా మన ప్రాంతం మీద చిత్తశుద్ధి చూపాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన సహాయం తీసుకోని, ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని శ్రీహర్ష డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీయస్‌యూ నాయకులు భాస్కర్, రమణ, కేపీయస్ సభ్యులు రామాంజనేయులు, వెంకీ, చిన్న, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్-రాష్ట్రపతి అధికారాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై విచారణ జరిపిన అనంతరం, బిల్లుల ఆమోదానికి గవర్నర్ లేదా రాష్ట్రపతికి గడువు విధించటం అనుచితమని న్యాయస్థానం తేల్చింది. గవర్నర్లు కారణం చెప్పకుండా బిల్లులను వెనక్కి పంపలేరని, వాటిని నిరవధికంగా నిలిపివేసే అధికారం తమకు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి సంబంధిత చర్యలు తీసుకోగలరని కోర్టు పేర్కొంది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న విచక్షణాధికారాన్ని గుర్తించినప్పటికీ, దానిని దుర్వినియోగం చేసే అవకాశం ఉండకూడదని సూచించింది. గవర్నర్ పాత్రను నిర్వచిస్తూ కోర్టు, బిల్లును పరిశీలించడం, అవసరమైతే సూచనలు ఇవ్వడం, లేదా రాష్ట్రపతికి పంపించటం మాత్రమే తమ అధికార పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాష్ట్రపాలనలో తుది నిర్ణయాధికారం ఎన్నికైన మంత్రివర్గానిదేనని, ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ కొనసాగలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యానం భారత రాజ్యాంగ పరిపాలన వ్యవస్థపై కీలక ప్రభావం చూపనుంది. బిల్లుల పెండింగ్ వ్యవహారాలపై గవర్నర్–సర్కార్ మధ్య నెలకొన్న వివాదాలు అధికమైన నేపథ్యంలో వచ్చిన ఈ తీర్పు, భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు–రాజ్యపాలల నిర్ణయ ప్రక్రియను మరింత స్పష్టంగా మారుస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# మేథో ఉగ్రవాదులే అత్యంత ప్రమాదకరం

అల్లర్లు, ఇటీవల ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటన ఈ ధోరణికి స్పష్టమైన ఉదాహరణలని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. ఢిల్లీ అల్లర్ల కేసులో ఉన్నతస్థాయి బెయిల్ పిటిషన్ల విచారణ సందర్భంగా ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఉమర్ ఖలీద్, షార్జిల్ ఇమామ్ సహా పలువురు దరఖాస్తు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ పోలీసులు తీవ్రంగా వ్యతిరేకించారు. క్షేత్రస్థాయి ఉగ్రవాద చర్యలకు మార్గం చూపే వ్యక్తులు వైద్యులు, ఇంజినీర్లు వంటి చదువుకున్నవారే కావడం ఆందోళనకరమని పోలీసులు పేర్కొన్నారు. దేశ వ్యతిరేక భావజాలాన్ని వ్యాప్తి చేసేందుకు ప్రేరేపిస్తున్న మేథో వర్గం మరింత ప్రమాదకరమని వారు వాదించారు. 2020లో పౌరసత్వ సవరణ చట్టం పై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న సమయంలో, షార్జిల్ ఇమామ్ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యల వీడియోలు నిరసన ప్రదేశాల్లో చూపించబడ్డాయని ఏఎస్జీ రాజు పేర్కొన్నారు. ఈ విధంగా ప్రేరేపించే వ్యాఖ్యలే అల్లర్లకు దారితీశాయని పోలీసులు సుప్రీంకోర్టులో సమర్పించిన వివరాల్లో పేర్కొన్నారు. ఈ విచారణలో ఢిల్లీ పోలీసుల తరఫున ఐదు ముఖ్యమైన



అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అల్లర్లకు దారితీసిన పరిస్థితులు, సోషల్ మీడియా ద్వారా తీసుకెళ్లిన సందేశాలు, ఆయా వ్యాఖ్యల ప్రభావం, ప్రేరేపణ తీరు, మరియు దేశ భద్రతకు కలిగే ప్రమాదాలపై సమగ్ర వివరాలు సమర్పించినట్లు సమాచారం. ఈ కేసులో తుది నిర్ణయం రాబోయే రోజుల్లో వెలువడే అవకాశముంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడుల సునామీ

**– టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు**

మనగళం, కర్నూలు సిటీ : విశాఖపట్నం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ లో కూటమి ప్రభుత్వం 14, 15 తేదీలలో ప్రతిష్టాత్మక నిర్వహించిన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు తెలిపారు. ఈ నేపథ్యంలో సదస్సుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి దిశగా విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామికవేత్తల సమిట్ పెట్టుబడుల సునామి విజృంభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పారిశ్రామికవేత్తల సదస్సు ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. పెట్టుబడులే కాకుండా 16 లక్షల పైగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా ఒక గొప్ప పారిశ్రామిక విప్లవంగా మారిందని పేర్కొన్నారు. దాదాపు 613 పారిశ్రామికవేత్తలతో 12 రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకార పత్రాలు సమర్పించడం జరిగిందని వివరించారు. 7.63 లక్షల కోట్ల రూపాయలు మన నారా లోకేష్, మంత్రులు చేతుల మీదుగా 5.62 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులతో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇంధన పారిశ్రామిక మౌలిక వసతులు వ్యవసాయ రంగా ఆధార పరిశ్రమల పైన పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనబరచారు. ఆంధ్రప్రదేశ్ యొక్క ఆర్థిక సమగ్ర అభివృద్ధికి నిదర్శనమని నారా చంద్రబాబునాయుడు సూచించిన విజన్ 2047 సాధికార దిశగా సాగింది. ఉత్తర ఆంధ్ర ప్రాంతంలో ఎయిర్ స్పేస్ హబ్ గాను, విశాఖపట్నం డేటా సెంటర్ ఐటీ హబ్ గాను, రాయలసీమ ప్రాంతం ఎలక్ట్రిసిటీ డ్రోన్ సిటీ ఆటోమొబైల్ సిటీగాను, రాజధానిని ప్రపంచ నగరాలలో మహానగరంగా తీర్చిదిద్దే విధంగా పారిశ్రామిక ఉపాధి కల్పన హబ్ గాను మార్చే విధంగా పెట్టుబడులను తీసుకురావడం జరిగిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాలను సమాన అభివృద్ధితో ముందుకు నడిపించేటటువంటి సమర్థవంతమైన నాయకుడి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈ సమిట్ విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వీడండి

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన లక్ష్మి నగర్, మద్దూర్ నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శానిటేషన్ ఇంస్పెక్టర్ చెన్నయతో పాటు ఇద్దరు సానిటేషన్ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులను జాప్యం సహించబోమని, వంద శాతం డోర్ టూ డోర్ చెత్తా సేకరణ జరగాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల వచ్చేంతవరకు ఉండరాదని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షక సిబ్బంది అందుబాటులో ఉంటూ, సత్వరమే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో ప్రజలపై దాడి చేస్తున్న ప్రమాదకరమైన 52 వీధి శునకాలను గార్గేయపురం డంప్‌యార్డుకు తరలించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, కార్పొరేటర్ రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: డీఎస్పీ భార్గవి

- క్రీడల్లో రాణిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యార్థులు.
- జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులు
- విద్యార్థులను సన్మానించిన డీఎస్పీ భార్గవి



మనగళం, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి విద్యార్థుల కు తెలిపారు. మండల కేంద్రమైన గోనెగండ్ల లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇద్దరు ఇంటర్ విద్యార్థులు రాజేశ్వరి, సుమలత జాతీయస్థాయి బేస్ బాల్ ఆడడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి గురువారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అందుకోసం కష్టపడాలని విద్యార్థులకు సూచించారు.ఏవైనా ఇబ్బందులు సమస్యలు ఉంటే మహిళా పోలీసుల దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ భార్గవి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో బేస్ బాల్ ఆడి, జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను డి.ఎస్.పి సన్మానించారు. అందుకు కృషిచేసిన పి ఈ టి కళ్యాణి ని, ప్రిన్సిపాల్ విద్యావతి లను డీఎస్పీ అభినందించారు.

# డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్





మనగళం, కర్నూలు సిటీ : అన్ని కోర్టు ప్రాంగణాలలో డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో డిసెంబర్ 13 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ పై ఇన్సూరెన్స్, మున్సిపల్, ఫైనాన్స్ %ఢ% చిట్ ఫండ్, బ్యాంక్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ న్యాయ వాదులు,బి యస్ యన్ యల్ అధికారులు, పంచాయతీ ఆఫీసర్స్ తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను, బ్యాంక్ డీఫాల్టర్ కేసులను,మున్సిపాలిటీ ప్రాపర్టీ టాక్స్ కేసులు,బియస్ యన్ఎల్ కేసులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్స్, పంచాయతీ ఆఫీసర్స్, మున్సిపాలిటీ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు, బిఎస్ యన్ఎల్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు సిటీ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి హెచ్చరించారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్యాజువాలిటీ ఎమర్జెన్సీ వార్డు, మేల్ ఓపీ, క్రిటికల్ ఎమర్జెన్సీ వార్డు, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరా తీశారు. ముందుగా క్యాజువాల్టీ ఎమర్జెన్సీ వార్డులో ట్రీట్మెంట్ తీసుకుంటున్న చిన్న కేశవ, కొండయ్య, షేక్ ఫాతిమా, రామచంద్రుడు అనే పేషెంట్ ల బంధువులతో కలెక్టర్ మాట్లాడారు. వైద్యులు ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు? ఎపుడు అడ్మిట్ అయ్యారు? ఏ కారణం చేత అడ్మిట్ అయ్యారు? సమయానికి మందులు వేస్తున్నారా? వైద్యులు సరిగా స్పందిస్తున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, వైద్యులు బాగా ట్రీట్మెంట్ చేస్తారని, త్వరగా కోలుకుంటారని కలెక్టర్ పేషెంట్ బంధువులకు ధైర్యం చెప్పారు. జనరల్ మెడిసిన్ ఓపీ విభాగాన్ని పరిశీలిస్తూ శీతాకాలం కదా.... సీజనల్ రోగాలతో ఎవరైనా అడ్మిట్ అవుతున్నారా? ఎక్కువగా ఎలాంటి రోగాలతో అడ్మిట్ అవుతున్నారు? అనే విషయాలను జనరల్ మెడిసిన్ ఓపీ విభాగం వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మేల్ ఓపీ ని పరిశీలిస్తూ కలెక్టర్ డాక్టర్ లతో మాట్లాడుతూ అడ్మిట్ అయిన పేషెంట్ కేస్ షీట్ వివరాలు సరిగా రాయాలన్నారు. పేషెంట్లకు సంబంధించిన రిజిస్టర్, రోగ నిర్ధారణ (డయాగ్నోసిస్) ఐపి నెంబర్లు ఎంట్రీలు సరిగా చేయడం లేదని, ఎంట్రీలు సక్రమంగా చేయాలని కలెక్టర్ సంబంధించిన ఆర్థో విభాగపు వైద్యులను ఆదేశించారు. వైద్యులు ఓపి రిజిస్టర్ లను ప్రత్యేకంగా పెట్టుకొని పేషెంట్ ల వివరాలతో పాటు రోగ నిర్ధారణ (డయాగ్నోసిస్) వివరాలు కూడా రాయాలన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉన్న టాయిలెట్ లను మరమ్మతులు చేయించేందుకు ఎస్టిమేట్ లను సిద్ధం చేసి ఫైల్ పంపించాలని కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ను ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలో ఉన్న న్యూరాలజీ, యూరాలజీ ఓటి థియేటర్స్ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా స్క్రాప్ చాలా ఎక్కువగా ఉందని శుభ్రం చేసుకోకుండా ఎందుకు ఇలాగే పెట్టారని, వీటి ద్వారా ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. స్క్రాప్ మొత్తం నెల లోపల తీసివేసి శుభ్రంగా పెట్టాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. డయాగ్నొస్టిక్ బ్లాక్ లోని సిటీ స్కాన్ రూమ్ ను పరిశీలిస్తూ వివరాలను కలెక్టర్ సూపరి%శీ%టెండెంట్ డా.వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు సమయపాలన, ఎఫ్ఆర్ఎస్ కు సంబంధించిన వివరాలు గురించి, న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లోని ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులతో ఆరా తీశారు. అనంతరం కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వారితో ప్రత్యేకంగా మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ వారితో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరి%శీ%టెండెంట్ లక్ష్మీ బాయ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు




# జైళ్లను తనిఖీ చేసిన జడ్జి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి, జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం పురుషుల, మహిళల జైళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేశారు. "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైదీ లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైదీలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైదీ లకు అందించే ఆహారాన్ని,రేషన్, ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం, ఖైదీలు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీర్వాదంతో లోక కళ్యాణార్థం అమావాస్య సందర్భంగా నవగ్రహ, లక్ష్మీ గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మీ సిబిల్ స్కోర్ తక్కువగా ఉందా?

న్యూఢిల్లీ, నవంబర్ 20, మనగళం,: బ్యాంకులో లోన్ కావాలన్నా, క్రెడిట్ కార్డు తీసుకోవాలన్నా ముందుగా పరిశీలించే అంశం సిబిల్ స్కోర్. 750 పైగా ఉంటేనే బ్యాంకులు పెద్దగా ఇబ్బంది పెట్టకుండా లోన్లు మంజూరు చేస్తాయి. అయితే చాలామంది వద్ద ఈ సంఖ్య 650 ప్రాంతంలోనే ఆగిపోతుంది. ఈ సంఖ్య పెద్ద ప్రమాదం కాకపోయినా, మంచి స్థాయి కాదు. అందువల్ల బ్యాంకులు ఇలాంటి స్కోరు ఉన్నవారిపై అనుమానంతో వ్యవహరిస్తాయి. లోన్లు ఇవ్వడానికి వెనకాడతాయి, ఇచ్చినా అధిక వడ్డీ రేట్లు విధించే అవకాశం ఉంటుంది. ప్రీమియం ప్రయోజనాలు కలిగిన క్రెడిట్ కార్డులు దొరకడం కూడా కష్టమే. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, సిబిల్ స్కోర్‌ను మెరుగుపరచడం అంత కష్టమైన పని కాదు. కొంచెం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తే 650 స్కోరు 700%-%750 మధ్యకు చేరడం చాలా సులభం. ముఖ్యంగా తీసుకున్న ఈఎంఐలను గడువులోపే చెల్లించడం అత్యంత కీలకం. ఒక్కరోజు ఆలస్యం చేసినా స్కోరుపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. 30 రోజుల ఆలస్యం అయితే మరింత పెద్ద దెబ్బ. అందుకే చాలామంది ఆటోపే అమలు చేస్తే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే క్రెడిట్ కార్డు లిమిట్ ఎంత ఉన్నా దాని మూడవ వంతు కంటే ఎక్కువ వినియోగించకపోవడం మంచిదని ఆర్థిక వర్గాలు చెబుతున్నాయి. లిమిట్ ఎక్కువగా వాడితే అప్పులపై మీరు అధికంగా ఆధారపడుతున్నారని బ్యాంకులు భావిస్తాయి

# సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

మనగళం, కర్నూలు సిటీ : సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ కార్మికులకు పిలుపునిచ్చారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలధర్గమ్మ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయూ 18వ ఆలిండియా మహాసభలు డిసెంబర్ 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు. గత మూడు సంవత్సరాలుగా కార్మికుల సమస్యల పైన చేసిన ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనుటకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ను ఒక ల్యాబ్ లాగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా రెండు వేల మంది ప్రతినిధులు పాల్గొని రాబోవు కాలంలో ఈ చట్టాలను తిప్పి కొట్టడానికి అవసరమైన పోరాటాలను రూపొందించబోతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శైలజ నీరజ రేణుకమ్మ జ్యోతి హైమావతి అరుణ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.




# పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేయాలి



**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, కర్నూలు సిటీ : పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. అలాగే పీఎంఈజిపి కింద కూడా ఎక్కువ మందికి లబ్ది కలిగేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి,ఎల్డీఎం లను ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి గురించి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఎంవోయూ ల గురించి కలెక్టర్ సమీక్షించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 3 క్లెయిమ్ లకు రూ.9 లక్షల 72 వేలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద ఒక క్లెయిమ్ కు రూ. 5,29,398, పవర్ కాస్ట్ రీయంబర్స్మెంట్ కింద ఒక క్లెయిమ్ కు రూ. 66,257, సేల్స్ ట్యాక్స్ రీయంబర్స్మెంట్ కింద ఒక క్లెయిమ్ కు రూ. 3,77,186, పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ డిడి జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామ చంద్రారావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్ ,జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి , ఏడి హార్టికల్చర్ రాజా కృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఐలా చైర్మన్ రామకృష్ణా రెడ్డి , ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శించిన పీఠాధిపతి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని హొస్పేట్ చింతామణి మఠం పీఠాధిపతులు శివానంద భారతి స్వామిజీ సందర్శించారు. పీఠాధిపతికి ఆలయ మర్యాదలతో అర్చకులు, ట్రస్ట్ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామిజీ ఆలయములోని దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఆశీర్వదించారు. ఈ దేవాలయం గణపతి సచ్చిదానంద స్వామిజీ స్వహస్తములతో ప్రతిష్టించిన క్షేత్రం అని ఈ సందర్భంగా స్వామీజీ గుర్తు చేశారు. అనంతరం ఆలయ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ శివ రామకృష్ణ స్వామిజీకి ఫల, పుష్పమాలికలను సమర్పించారు. కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు కృష్ణమూర్తి, ప్రసాద్ , మాతృమండలి సభ్యులు స్వామిజీ ఆశీర్వాదం తీసుకున్నారు.



# కర్నూలు మండలంలో కోటి సంతకాలు సక్సెస్ సంతకాలు పూర్తి చేసిన పత్రాలు అందజేత

మన గళం కర్నూలు: రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉవ్వెత్తున వ్యతిరేకత ఎగిసిపడింది. కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలంలో కుడా మాజీ చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతుకాల ఉద్యమం గురువారంతో పూర్తయింది. కుడా మాజీ చైర్మన్, వైఎస్ఆర్సీపీ ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు మండలంలోని గార్గేయపురం, దిన్నెదేవరపాడు గ్రామాల్లో ఈ లక్ష్యాన్ని ముందుగానే పూర్తిచేయడంతో ప్రైవేటీకరణపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు అద్దంపట్టింది. ఈ నెలాఖరు నాటికి సంతకాల సేకరణ పూర్తిచేయాల్సి ఉండగా, 20వ తేదీకే పూర్తిచేసి గురువారం ఆ పత్రాలను కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను వారు అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హర్షవర్ధన్‌రెడ్డి, సతీష్ మాట్లాడుతూ.. అక్టోబర్ 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకూ రచ్చబండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అలాగూ ఈ నెల 12న నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగస్వామ్యులయ్యారు. పేదలకు ప్రభుత్వ వైద్యం దూరం అవుతుందని చాటిచెబుతూ మేమంతా నియోజకవర్గంలో పర్యటించి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. సంతకాలు చేసిన పత్రాలను జిల్లా అధ్యక్షుడికి అప్పగిస్తామని, ఆ తరువాత పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తారన్నారు. అనంతరం గవర్నర్‌కు కోటి సంతకాల సేకరణ పత్రాలు అందజేస్తామన్నారు. మిగతా గ్రామాల్లో కూడా త్వరలోనే సంతకాల సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ఉపాధ్యక్షులు నెహమియా, మండల కన్వీనర్ మోహన్ బాబు, కోడుమూరు నియోజకవర్గ ఎంప్లాయిస్ పింఛన్స్ విభాగం అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, బైరెడ్డి కోటీశ్వర రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తేనే సురేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కటిక గౌతం, మాజీ ఆప్షన్ నెంబర్ అజివుల్లా, మైనార్టీ జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, నజీరుద్దీన్, ప్రవీణ్, కర్నూలు మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సుమలత, షేక్ షరీఫ్, సుభాన్, ఉషేనయ్య, కర్నూలు మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీధర్, రామరాజు, రాజగోపాల్, రాముడు, మహేష్, ప్రతాప్,జాకీర్, మునీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ వైద్య సేవలపై సమీక్ష




మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఎన్టీఆర్ వైద్య సేవలపై సమీక్ష హెచ్వోడీలతో ఆసుపత్రి అడిషనల్ డీ ఎంఈ అండ్ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో నెలనెలా పెరిగిన కేసులు దృష్ట్యా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించేందుకై వైద్యులను మరింత సమర్ధవంతంగా సేవలను అందించాలని సూచించారు. ఈ హాస్పిటల్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలని హెచ్వోడీలను ఆదేశించారు. ఓపి, ఐపి, డిశ్చార్జ్, ఫార్మసీ వంటి విభాగాల డేటా ఎంట్రీ ప్రాసెస్‌ను పరిశీలించి, మానిటరింగ్ చెయ్యాలని హెచ్వోడిలకు సూచించారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. నాగేశ్వరరావు, డా. లక్ష్మీబాయి, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సీఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, ఆర్ఎంఓ డా. వెంకటరమణ, హెచ్వోడీలు డా. శ్రీనివాసులు, డా. రామ్ శివనాయక్, అసోసియేట్ ప్రొఫెసర్, డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. కిరణ్ కుమార్, ఆసుపత్రి %ూణ% మలేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



మనగళం, మంత్రాలయం : అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసులకు సూచించారు. గురువారం మంత్రాల యం సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయంలో నమోదైన కేసులకు సంబంధించి పెండింగ్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదు చేసి , శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులను ఛేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డీఎస్పీ ఎమ్. ఎన్. భార్గవి, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సీఐ రామాంజులు ఉన్నారు.

# పనితీరు మెరుగుపరుచుకోండి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : పారిశుధ్య సిబ్బంది తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ హెచ్చరించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పురమిత్ర, పీజీఆర్ఎస్, పత్రికల్లో వచ్చే కథనాలపై తక్షణమే స్పందించాలను ఆదేశించారు. సామూహిక మరుగుదొడ్ల శుభ్రత రోజువారీగా జరిగేలా చూడాలని, డోర్ టూ డోర్ తడి%-%పొడి చెత్త సేకరణలో ఎవ్వరూ నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. నగర పారిశుధ్య పనులు కొన్ని ప్రాంతాల్లో అధ్వాన స్థితికి చేరుతున్నాయని అసహనం చేశారు. కొంతమంది కార్యదర్శులు కార్మికుల మొబైల్ ఆధారిత హాజరును ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాల శుభ్రతకు తీసుకునే సమయంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. సచివాలయ పరిధిలోని దుకాణాల సంఖ్యపై అవగాహన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. డెంగీ కేసులు ఎక్కువైన ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు చేపట్టకపోవడం బాధ్యత అవసరమన్నారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై తనిఖీలు, జరిమానాలు తప్పనిసరిగా విధించాలని ఆదేశించారు.డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పూడిక తీత పనులు నిరంతరంగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఎంహెచ్ఓ నాగశివ ప్రసాద్ మాట్లాడుతూ.. విధుల పట్ల ప్రతి విభాగం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# రైతులకు ఆర్థిక సహకారం అందిద్దాం


**- సహకార సంఘాల అధ్యక్షులతో ఎమ్మెల్యే కే ఈ సమీక్ష**



మనగళం, పత్తికొండ : సహకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థికంగా సహకారం అందిద్దామని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని సహకార సంఘాల అధ్యక్షులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు దీర్ఘకాలిక రుణాలను అందించాలని, సబ్సిడీపై వ్యవసాయాదారిత పనిముట్లను అందించాలన్నారు. అలాగే సబ్సిడీపై ఎరువులు అందించేందుకు కృషి చేయాలి అన్నారు. సమీక్షలో పత్తికొండ, మారెళ్ళ, ఉప్పర్లపల్లి, మద్దికేర, బురుజుల, కోయిలకొండ, క్రిష్ణగిరి, వెల్దుర్తి సహకార సంఘాల అధ్యక్షులు చందోలి రంగప్ప, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, అప్ప వేణు అప్ప వేణు, ఆనంద్, ఎర్రిస్వామి, నక్క నాగరాజు, శేషాద్రి, రమాకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (20.11.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహా గణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయ స్వామి వారికి పంచా మృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైల క్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## బాలోత్సవం పండుగ ను జయప్రదం చేయాలి



మనగళం, కర్నూలు సిటీ : కేశవరెడ్డి విద్యాసంస్థ వెంకటరమణ కాలనీ లో డిసెంబర్ నెల 9,10, తేదీ లలో జరిగే 5 వ బాలోత్సవం పిల్లల పండుగ ను జయప్రదం చెయ్యాలని డెంటిస్ట్ డాక్టర్ రాయపు రామచంద్రారెడ్డి, కార్యదర్శి ధనుంజయ కోరారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన సమావేశం లో దంతాల సంరక్షణపై డెంటిస్ట్ సూచనలు చేశారు. ఆరోగ్య సంరక్షణతో దంతాల పాత్ర చాలా ముఖ్యమైనదని చెప్పారు. రోజుకు రెండు సార్లు బ్రెస్సింగ్ చేసుకోవాలని జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు బాలల కు జరిగే పోటీలలో పాల్గొనాలని, ఉపాధ్యాయుల ను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలిని, అప్పుడే విజ్ఞవంతులు అవుతారని తెలిపారు.

## మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలి.



( ఆలూరు మనగళం ): ఏపీ మోడల్ స్కూల్, హాస్టల్ లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసి వేతనాలు పెంపుదల చేయాలని కోరుతూ బుధవారం డి ఈఓ శ్యామ్యుల్ పాల్ కు విన్నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ హాస్టల్స్ వార్డెన్ ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఔట్ సోర్సింగ్ విధానంలో ఉన్న ఫిజికల్ డైరెక్టర్ లను కాంట్రాక్ట్ విధానం లోకి మార్పు చేశారు. అదే విభాగం లో ఉన్న ఔట్ సోర్సింగ్ విధానం లో ఉన్న వారిని మాత్రం కాంట్రాక్ లోకి మార్చకపోవడం వల్ల చాలీ చాలని వేతనలో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బందులు పడుతునారన్నారు. అలాగే హాస్టల్ సిబ్బందికి కరోనా కాలం నాటి 8 నెలల వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం దృషికి సమస్యలు తీసుకెళ్తామని డిఈఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఉమ, విశాలమ్మ, విజయలక్ష్మీ, రెడ్డి లక్ష్మీ, బసాపురం లక్ష్మీ పాల్గొన్నా రు .

## వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కు దరఖాస్తు చేసుకోండి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తు చేసుకునే పాత్రికేయులు అక్రిడిటేషన్ వెబ్సైటు హెచ్ టీటీపీఎస్//మీడియారిలేషన్స్.ఏపీ.జీఓవీ.ఐఎన్ లో వ్యక్తిగతంగా ముందుగా జర్నలిస్ట్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలు ఐ అండ్ పి ఆర్ లో రిజిస్టర్ అయ్యాక జర్నలిస్ట్ లు తాము పనిచేస్తున్న సంస్థ వివరాలు ఇచ్చి దరఖాస్తు సబ్మిట్ చేయవచ్చున్నారు. అదే విధంగా జిల్లా నుండి ప్రచురితం అవుతున్న దినపత్రికలు, పీరియాడికల్స్ మరియు కేబుల్ ఛానల్స్ సంస్థలకు సంబంధించి వివరాలు పోర్టల్ లో పొందుపరచిన అనంతరమే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున, ఆయా దినపత్రికలు, పీరియాడికల్స్, కేబుల్ టీవీ యాజమాన్యాలు సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి ఒక సెట్ జిరాక్స్ కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కలెక్టరేట్ కాంపౌండ్, కర్నూలు కార్యాలయంలో అందచేయాలని తెలిపారు.

అందించాల్సిన డాక్యుమెంట్ల వివరాలు

1. దినపత్రికలు/పత్రికలకు పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్. 2. దినపత్రికలు/పత్రికలకు ఏబీసీ/ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (మునుపటి రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా) ఎంప్యానెల్డ్ సీఏ సర్టిఫికేట్. 3. సంస్థ యొక్క పాన్ కార్డ్ మరియు గత 2 సంవత్సరాల ఐటీ రిటర్న్ (వార్తా సంస్థలకు) యొక్క ఫోటో కాపీ. 4. పీఆర్జీఐకి సమర్పించిన వార్షిక రిటర్న్‌ల తాజా కాపీ (దినపత్రికలు మరియు పత్రికల కోసం), 5. ముద్రించిన మరియు అమ్ముడైన కాపీల ప్రచురణకర్త సర్టిఫికేట్ (దినపత్రికలు మరియు పత్రికలకు). 6. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రెగ్యులేషన్ చట్టం 1995 కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (కేబుల్ ఛానెల్‌ల కోసం)/ఏ.పీ. ఫైబర్‌నెట్ నుండి అధికార లేఖ.7. షాపులు, స్థాపనల చట్టం/ కంపెనీల చట్టం కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (వార్తా సంస్థలకు)పై డాక్యుమెంట్లను అందచేస్తూ, అర్హత కలిగిన జర్నలిస్టులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

## రాజరాజేశ్వరి కూచిపూడి కళాశాల వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (20.11.2025) శ్రీ రాజరాజేశ్వరీ కూచిపూడి కళాశాల, రాజమండ్రి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకస్తుతి, శివతాండవం,కాలభైరవాష్టకం, శ్రీశైల శివమయం, ఓంకారనాదం, శంకరా శశిధర, శ్రీచక్రరాజ సింహాసనే తదితర గీతాలకు శరణ్యశ్రీప్రవల్లిక, అక్షిత, బిందు, ప్రణమ్య, చాతుర్య, లలిత, వేదశ్రీ, పల్లవి, రూప, సహస్ర, అఖిల తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ విభూది రామ్ ప్రసాద్ మరియు వారి బృందం, కాకినాడ వారిచే 'శివలీలలు' కంజీర కథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో కథకులుగా విభూతి రామ్ ప్రసాద్, హార్మోనియం సహకారాన్ని చక్రీ, డోలక్ సహకారాన్ని గోవిందరాజు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ,




సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## అరికేర గురుకులంలో...ఒక గురువుదే పెత్తనం.

**- సమస్యలు పరిష్కారించాల్సింది పోయి, సృష్టిస్తున్న ఆర్ట్ అచ్చయ్య.**
**- గురుకులంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి, వాటిని పరిష్కారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేదన.**





విద్యార్థులు కార్లు కడుగుతున్న దృశ్యం.



(ఆలూరు మనగళం): ఆలూరు మండలం, అరికేర గురుకులంలో ఒక గురువుదే పెత్తనం అన్నట్టు నడుస్తుంది యవ్వారం. అక్కడ ఆఫీస్ స్టాఫ్, నుండి విద్యార్థులు, వంట మనుషులు మొదులుకొని పారిశుధ్య కార్మికులు మరియు సెక్యూరిటీ గార్డ్ వరకు అరచేతిలో పెట్టుకొని ఆడిస్తున్న, ఆంధ్రప్రదేశ్ ఆర్ట్ టీచర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ మిస్టర్ అచ్చయ్య. అంత బాగానే ఉంది అనుకుంటే, కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన విన్నా తర్వాత తెలిసింది ఆర్ట్ అచ్చయ్య నిర్వహం. ఎందబ్బా అని కొంతమంది విలేకరులు వెళ్లి ఆర్ట్ అచ్చయ్యను వివరణ కోరకు వెళ్ళాము. ఇక్కడ చూడండి (విలేకరులు) మేము వెళ్ళింది సాయంత్రం 5:30నికు, వెళ్లి చుస్తే గురుకులంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు గెస్ట్ ఫ్యాకల్టీ ఇద్దరు తప్పా, ఎవరు లేరు. అరగంట సేపు అక్కడే కూర్చొని, తర్వాత విద్యార్థులను అడిగితే, ఇక్కడ అంత గురువులకు గురువు, గురుకులం గురువు ఆర్ట్ అచ్చయ్యదే రాజ్యం, అయన చెప్పిందే రాజ్యం అన్నట్టు తెలిండి. విద్యార్థుల నుండి తోటి అధ్యాపకులు, స్టాఫ్ మరియు సెక్యూరిటీ వరకు అంత అచ్చయ్య మాట వినాల్సిందే అన్నారు. అవునా సరే ఆర్ట్ అచ్చయ్యకి, వైస్ ప్రిన్సిపాల్ ఫోన్ తో కాల్ చేసాము. అయన స్పందన వర్ణనదీతం, కాల్ చేసి ఆర్ట్ టీచర్ అచ్చయ్య సార్ నా అని అడిగితే, అవును మీరు ఎవరు అన్నారు. సార్ విలేకరులు వచ్చాము అన్నము. అవునా సరే ఏమిటీ అన్నారు, మీతో కొంచం మాట్లాడాలి అన్నము. ఈరోజు నేను చపాతీ తినాలి అనిపిస్తుంది, చపాతీ చేయించుకొని పార్సెల్ తీసుకొని వస్తాను, మీరు నాతో పనుంటే వెయిట్ చేయండి వస్తాను అన్నారు. లేదు సార్ రెండు విషయాలు మాట్లాడాలి అన్నాము ఓకే ఓకే అంటూ కాల్ కట్ చేశారు. వెయిట్ చేసాము తీరా అయన దాదాపు రెండు గంటల తర్వాత 7:40 కి, ఆది సెక్యూరిటీ గార్డ్ ను కార్ డ్రైవర్ పెటరుకొని వచ్చారు. ఇంత పెద్ద గురుకులంలో ఎవరు లేకుండా రాత్రి మీరు బయటకు వెళ్ళితే పిల్లల పరిస్థితి ఏంటి అనగా, మాములే ఏది అయ్యేది ఉంటే ఆది అవుతుంది అన్నారు. గురుకులంలో రూల్ అఫ్ ఆర్ట్ అచ్చయ్య అని వినిపిస్తుంది అని ప్రశ్నించగా, అవును నేను ఇక్కడ సీనియర్, నేను చెప్పినట్టు అందరు నడుచుకోవాలి అన్నారు. పాఠశాల ఆవరణలో ఆది ఒక స్కూల్ బిల్డింగ్ లో కిరాణా స్టోర్ నడుపుతున్నారు అని మాకు సమాచారం వచ్చింది సార్ అంటే, అవును పెట్టాను థిస్ ఇస్ గవర్నమెంట్ ఆర్డర్ అంటూ సమాధానం ఇచ్చారు. ఒకసారి ఆదర్ కాపీ చూపించండి అని కోరాము, మీకెందుకు సాక్షాత్తు డీసీవో గారే చెప్పారు. మీరు ఎవరికి చెప్పిన, ఎవ్వరు ఏమి చేయలేరు. నేను బెస్ట్ ఆర్ట్ టీచర్ గా సిఎం చంద్రబాబుతోనే అవార్డు పొందను, పిల్లలకోసం పెన్నులు, పెన్సిల్ లు అమ్ముతాను, తప్పా అని ఎదురు ప్రశ్న వేశారు. పెన్నులు, పెన్సిల్స్ అయితే ఓకే అన్నాము. ఒకసారి కిరాణా స్టోర్ తాళం తీయండి అని కోరగా, ఓకే వై నాట్ అంటూ తీశారు. అక్కడకి వెళ్లి చుస్తే పట్టుమని పది పెన్సిల్, పది పెన్నులు లేవు, బాక్సలు బాక్సలు తినబండరాలు మరియు స్వీట్ డబ్బులు ఉన్నాయి. ఏంటి సార్ మీరు ఆర్ట్ అవార్డు గ్రహిత అయుండి, పిల్లలకు చదువు చెప్పాలి కదా, వ్యాపారం చేస్తే ఎలా అంటే, 1985 నుండే నేను ఆర్డర్ తెచ్చుకొన్నాను, ఏమి అమ్మురాదా అన్నారు. ఒక టీచర్ అయుండి వ్యాపారం చేస్తే ఎలా అంటే, ఏదేక్షగా అమ్ముతా, వీలుంటే క్లాస్ లో టీచర్స్ రాకుంటే ఆ సమయంలో అక్కడే అమ్ముతా అంటూ దురుసుగా, అసభ్యంగా మాట్లాడుతు,

వెళ్ళండి వెళ్ళండి అంటూ సమాధానం ఇచ్చారు. అనంతరం అచ్చయ్య మాట్లాడుతు మీ విలేకరి కొడుకు, ఒకడు నా చొక్కలో 500/- రూపాయలు దొంగతనం చేశాడు అన్నారు. బాధ్యతగల హోదాలో ఉంటూ ఇలా మాట్లాడం సరికాదు, ఈ విషయాలు అన్ని ప్రిన్సిపాల్ మనోరాజుకు తెలుసా అంటే, డీసీవో గారికే తెలుసు, డీసీవో పర్మిషన్ తోనే కిరాణా నడుపుతా, పెత్తనం చేస్తా అని బదులు ఇచ్చారు. కాదు సార్ విద్యార్థులను మనసు మార్చి గ్రూపులగా విబేధాలు సృష్టిస్తున్నారు అని ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులే ఆరోపించారు. పిల్లల మనుసు మారుస్తానో, మతం మారుస్తానో మీకెందు, వారం వారం చర్చ్ కు కొంతమందిని తీసుకెళ్లాత అంతే అన్నారు. ఇలా చేయడం తప్పు కదా అని ప్రశ్నిస్తే, ఏమి కాదు పోండి అన్నారు. విద్యార్థులతో గొడ్డు చాకిరీ చేపిస్తున్నారు, అని కూడ ఆరోపణలు ఉన్నాయి, ఏమంటారు అంటే, అలాంటిది ఏమి లేదు, నేను అంటే పిల్లలకు అభిమానం. అందుకే నా కార్, అలానే ప్రిన్సిపాల్ కార్ కూడ కడగతారు. పిల్లలు కూడ ఇక్కడ నుండి వెళ్లిన తర్వాత పని నేర్చుకోవాలి కదా అంటూ బదులిచ్చారు. మీ పైన చాలా ఆరోపణలు వస్తున్నాయి ఏంటి అని అడిగితే, రానిలే నేను ఇక్కడ సీనియర్ అనే మాట తప్పా, అలాంటి ఏమి జరగవు అనే మాటే రాదు ఆర్ట్ అచ్చయ్యకు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతు, విద్యార్థుకు విద్యాబుద్ధులు నేర్పించాలి కానీ, పిల్లల మధ్యలో విబేధాలు, మనస్పర్థలు, మతకలహాలు, మరియు భయం సృష్టిస్తూ, కార్లు కడిగించడం, వంటి పనులు చేపిస్తున్న ఆర్ట్ టీచర్ అచ్చయ్యను వేరే చోటకు బదిలీ చేయాలని, ఈయనకు అనుకూలంగా ఉన్న సెక్యూరిటీ తిమ్మప్ప ను విధుల నుండి తొలిగించాలి కోరారు. గురుకుల పాఠశాలలో విరిగిపోయిన బల్లలు, బెంచులు, ఇతర సమగ్నిని టెండర్ ద్వారా అమ్మవలసిన వస్తువులను, ఇక్కడ అధికారులు బయటకు ఏదేక్షగా అమ్ముతారు, ఈ విషయం కూడ తెరమీదకు వచ్చింది.

**మనోరాజు, గురుకులం ఇంచార్జి ప్రిన్సిపాల్:** మరుసటి రోజు సోమవారం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మనోరాజును సమస్యలకు వివరణ కోరగా, నా మాట ఎవరు వినరు, నన్ను సహచర సభ్యుడుగానే చూస్తున్నారు తప్పా, ప్రిన్సిపాల్ గా నాకు పూర్తి గుర్తింపు లేదు అని బదులుఇచ్చారు. గురుకుల పాఠశాలలో వంట మనుషులు కొరత ఎక్కవగా ఉంది.... వంట మనిషి, కాశి విశ్వనాథ్. పాఠశాలలో దాదాపు 550 మంది పిల్లలు ఉన్నారు. పిల్లలకు సమయానికి భోజనం ఏర్పాటు చేయాలంటే ఇబ్బంది అవుతుంది. మా నలుగురులో ఒకరు అనారోగ్యంతో విధులకు రాకపోతే, ఆ రోజు గడిచిపోయేంతవరకు భయం భయంగా ఉంటుంది. 100 పిల్లలకు ఒక వంట మనిషి ఉండాలి, 550 మందికి పిల్లలుకు గాను 6 మంది వంట మనుషులు ఉండాలని కోరారు.

**డీసీవో కు విద్యార్థుల తల్లిదండ్రులు మనవి:** అరికేర గురుకుల పాఠశాలకు గణమైన చరిత్ర ఉంది. ఇక్కడ చదువుకొన్న వారు పెద్ద పెద్ద హోదాలో ఉన్నారు. మేము గర్విస్తున్నాము. కాకపోతే ఇక్కడ 10వ తరగతి అనంతరం ఇంటర్మీడియట్ చదివే పిల్లలకు ఇక్కడ సి.ఇ.సి మరియు హెచ్.ఇ.సి కోర్సులతో పాటు ఎం.పి.సి మరియు బై.పి.సి కోర్సులు ఏర్పాటు చేస్తే, మా పిల్లలు ఇక్కడే బాగా చదువుకొంటారు అని ఆశించారు.




**కర్నూలు జిల్లా డీసీవో శ్రీదేవి:** అరికేరి గురుకుల పాఠశాలపై వచ్చిన వార్త కథనాలతో వెంటనే స్పందించిన డీసీవో. డీసీవో ను సమస్యలపై వివరణ కోరగా, మీరు రాసిన వార్తలు ద్వారా నా దృష్టికి వచ్చింది. అంత సవ్యంగానే గురుకుల పాఠశాల నడుస్తుంది అనుకున్నాము. ఇక్కడ ఉన్న సమస్యలపై వెంటనే విచారణ జెరిపి, స్టోర్ క్లోజ్ చేసి, సెక్యూరిటీ తిమ్మప్పపై తగు చర్యలు తీసుకొని, వంట మనుషుల సమస్యను, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కోరిక మేరకు అదనంగా కోర్సలు ఏర్పాటుకు మరియు గురుకుల పాఠశాల అభివృద్ధి కృషి చేస్తాము అన్నారు.



- విచారిస్తున్న, డీసీవో శ్రీదేవి

# నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు



– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, నంద్యాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపించినా, పర్యవేక్షణ కరువైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, కాంట్రాక్టును కూడా బ్లాక్ లిస్టులో ఉంచుతామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షణలో నంద్యాల దిశా కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్టేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎంత శ్రామిస్తున్నారో ఎంపీలుగా మాకు తెలుస్తోంది. అన్ని శాఖల అధికారులు వీటిని గమనించి మన నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా, నిరంతర పనుల పర్యవేక్షణ, నాణ్యతప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. మనకు కేంద్రం ఇచ్చిన నిధులు సకాలంలో ఖర్చు చేస్తే ఇంకా ఎక్కువ నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని, ఇది అధికారులు గుర్తించి పనులు చేయాలని ఆమె కోరారు. అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. దిశా సమావేశానికి జాతీయ రహదారుల అధికారులు రాకపోవడంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కువ ఫిర్యాదులు ఆ రెండు శాఖల నుంచే వస్తున్నాయని, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో ఈ నెలాఖర్ లోనే సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. 82 కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశా సమావేశంలో సమీక్షా నిర్వహించినట్లు ఆమె వివరించారు. నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల, అధికారుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , డిప్యూటీ సి ఈ ఓ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, రాష్ట్రస్థాయి దిశా కమిటీ మెంబర్ లు నూకల సుస్మిత, పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, యల్లాల బాబు, నంద్యాల జిల్లాస్థాయి దిశా కమిటీ మెంబర్ లు డాక్టర్ పి. బాబన్, డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో పోలీస్ శాఖకు బొలెరో వాహనం

– శాంతిభద్రతల నిర్వహణ, పోలీసుశాఖ బలోపేతం కోసం అప్పగింత.
– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



మనగళం, నంద్యాల : శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం, నంద్యాల జిల్లా పోలీసుశాఖకు ఒక బొలెరో నియో వాహనాన్ని తన ఎంపీ నిధులతో అందజేయడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి లాంఛనంగా జెండా ఊపి బొలెరో నియో వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోహణ్ మాట్లాడారు. అత్యవసర సమయాల్లో, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి, పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ఈ వాహనాన్ని అప్పగించామన్నారు. ఈ వాహనం ప్రత్యేకంగా పెట్రోలింగ్, చిన్న పిల్లలు, మహిళల భద్రత, అత్యవసర కాల్ల కోసం ఏర్పాటు చేయబడిందన వివరించారు.

# రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న పాలకుర్తి తిక్కారెడ్డి



మనగళం, మంత్రాలయం : మంత్రాలయం లో వెలసిన రాఘవేంద్ర స్వామి మఠం లో అమావాస్య పర్వదినం సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయనకు పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసి శాలువా పూలమాలతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి అందరు బాగుండాలి అని ఆ భగవంతుని కృప ఎల్లప్పుడు అందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పన్నాగ వెంకటేశప్ప స్వామి, మాధవరం అమర్నాథ్ రెడ్డి, మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి, కోసిగి నాడిగేని తాయన్న,నాడిగేని మహాదేవ, మహేష్, వట్టేప్ప గారి నరసింహులు, రామకృష్ణ, హనుమంతు,సంకప్ప, యోబు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారుల ఆరోగ్యం బాగుంది

మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లాలోని మిట్ట కందాల గ్రామం మూడవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురి కావడంతో వైద్య చికిత్సలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం స్థిరంగా ఉండడంతో వారందరినీ కూడా హాస్పిటల్ నుండి తమ ఇళ్లకు పంపడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రానికి సరఫరా చేసే ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపించామని, రిపోర్టులు అందవలసి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# విస్తృతంగా ఆప్టా సభ్యత్వ నమోదు



మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండలం రాం నగర్, గుడికల్, ఆస్పరి మండలం లోని పలు పాఠశాలలో ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు ఎం మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సేవా లాల్ నాయక్ ఆధ్వర్యం లో సభ్యతం నమోదు సాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా రంగ సమస్య ల పై ఆప్టా నాయకుల పరిష్కారం చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు ఎదురయ్యే వృత్తి పరమైన అన్ని సమస్య లకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఏ సమస్య వచ్చినా తమకు తెలుపాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం లో కర్నూలు జిల్లా ఆర్థిక కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ప్రజల నుండి ఫిర్యాదులు సేకరణ



మన గళండోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రేపు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి పార్టీ కార్యాల ప్రతినిధులు తెలిపారు. కావున పట్టణ మరియు మండల ప్రజలు మీ సమస్యలను అర్జీ రూపంలో ఆధార్ కార్డుతో సహా వినియోగించుకోగలరని తెలిపారు.

# క్రెడిట్ కార్డు తీసుకోవాలనుకుంటున్నారా?

హైదరాబాద్, నవంబర్ 20, మన గళం : ఇప్పటి కాలంలో దాదాపు ప్రతి కుటుంబంలోనూ క్రెడిట్ కార్డు ఒక అవసరంగా మారింది. ఉద్యోగం చేసే వారు, వ్యాపారం చూసుకునే వారు, ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారుఅందరూ ఈ ప్లాస్టిక్ మనీపై ఆధారపడుతున్నారు. అత్యవసర సమయంలో మన దగ్గర డబ్బు లేకపోయినా కొనుగోళ్లు చేసే వీలుండటం, ఆఫర్లు ఎక్కువగా రావటం, సౌకర్యవంతంగా చెల్లింపులు చేసుకోవటం వంటి ప్రయోజనాల వల్ల క్రెడిట్ కార్డుల వినియోగం వేగంగా పెరిగిపోయింది. అయితే అన్ని కార్డులు ఒకే విధంగా ఉండవు. కొన్ని సంస్థలు చేరిక రుసుము, వార్షిక రుసుము పేరుతో పెద్ద మొత్తంలో వసూలు చేస్తుంటే%ా% మరికొన్ని మాత్రం పూర్తిగా ఉచితంగా కార్డులు ఇస్తున్నాయి.

ఈ నేపథ్యంలో చాలా మంది వినియోగదారులు "ఎటువంటి రుసుములు లేకుండా లభించే ఉత్తమ క్రెడిట్ కార్డులు ఏవి?" అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల అవసరాలు, రుసుముల వివరాలు, అందించే ప్రయోజనాలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటే%ా% ప్రస్తుతం దేశంలో కొన్ని ప్రధాన బ్యాంకులు అందిస్తున్న కార్డులు అత్యంత లాభదాయకంగా నిలుస్తున్నాయి.

# గూడూరు పట్టణంలో రచ్చబండ- కోటి సంతకాల సేకరణ





మన గళం గూడూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని గూడూరు మండలంలో స్థానికంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు మన పిల్లల వైద్య విద్య కోసం వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా ఉద్యమంలో పాల్గొని కోటి సంతకాల సేకరణలో భాగస్వాములు కావాలనికుడా మాజీ ఛైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల అనుసరంగా కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పిలుపునిచ్చారు. కోడుమూరు నియోజకవర్గం గూడూరు పట్టణంలో గురువారం ఛైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ అస్లాం, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, గూడూరు టౌన్ కన్వీనర్ అబెల్, కోడుమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, కౌన్సిలర్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచ్చబండ-కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో డాక్టర్ ఆదిమూలపు సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వైఎస్ఆర్ సర్కిల్‌లో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలన్న దృఢ సంకల్పంతో 17 వైద్య కళాశాలలకు అనుమతులు తీసుకువచ్చి నిర్మాణాలు చేపట్టారన్నారు. పేదలకు అందాల్సిన వైద్యాన్ని కార్పొరేట్‌ల చేతిలో అప్పణంగా పెట్టేందుకు నేడు చంద్రబాబు ప్రభుత్వం ఆ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుండటం దారుణమన్నారు. చంద్రబాబు ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికే గ్రామాలలో సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి నిరసన తెలియజేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేసి చంద్రబాబు ప్రభుత్వ కుతంత్రాలకు చరమ గీతం పాడటం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు వైస్ ఛైర్మన్ లక్ష్మన్న, కౌన్సిలర్లు నందకిషోర్, డ్రైవర్ మద్దిలేటి, కో ఆప్షన్ మెంబర్ మదర్, కర్నూలు మండల ఉపాధ్యక్షులు నెహెమియా, కర్నూలు మండల కన్వీనర్ మోహన్ బాబు, గూడూరు మండల కన్వీనర్ రామాంజనేయులు గూడూరు మండల కోఆప్షన్ సభ్యులు దౌలత్, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి మహేశ్వర రెడ్డి, కార్మిక జిల్లా కార్యదర్శి దివాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి మాధవస్వామి, కర్నూలు మండల ఎస్ సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గూడూరు మండల ట్రెజరీ రామచంద్రుడు, గూడూరు టౌన్ వైస్ కన్వీనర్లు గంగాధర్, ఆంజనేయులు, హబీబ్, గిడ్డయ్య, రవి ప్రతాప్, ప్రభాకర్, శివ, మధు, సుంకన్న, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వెల్ఫేర్ బోర్డును పునర్ ప్రారంభించాలని




మనగళం, కలెక్టరేట్ : ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ వెల్ఫేర్ బోర్డును పునర్ ప్రారంభించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే సుధాకరప్పఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కాజా బాషా, జిల్లా నాయకులు టి రాముడు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ వెల్ఫేర్ బోర్డు నిలిచిపోవడం వల్ల సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కార్మికులపట్ల దుర్మార్గంగా వ్యవహరించి సంక్షేమ బోర్డును 12, 14 మెమోను తీసుకువచ్చి నిలుపుదల చేసిందని విమర్శించారు. కూటమి పెద్దలు ఎన్నికల ముందు తమ ప్రభుత్వం వస్తే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభిస్తామని చెప్పి మభ్యపెట్టిందని ఆరోపించారు. కూటమి సర్కార్ అధికారం చేపట్టి 18 నెలలు కావస్తున్న ఇప్పటికీ సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించడం లేదని, ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలనుపరిష్కరించకపోతే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తక్షణమే 12 14 మెమోను రద్దు చేసి సంక్షేమ వెల్ఫేర్ బోర్డును పునర్ ప్రారంభించాలి. పెండింగ్లో ఉన్న క్లైమ్లకు నిధులు ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో ప్రజా ప్రతినిధులనుప్రభుత్వఅధికారులను పరిపాలన చేయనీయకుండా స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెయింటర్స్ యూనియన్ నాయకులు జాఫర్ హుస్సేన్, సెంట్రింగ్ యూనియన్ నాయకులు దస్తగిరి, రఫీ, జైపాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర నాయకులు ప్రభాకర్, మద్దిలేటి, ఏసు, మూసా ఖాన్, జలాలుద్దీన్, లక్ష్మన్న, గోపాల్, విజయుడు, రాజు, శ్రీనివాసులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య..ప్రదాత




సొంతంగా ఏర్పాటు చేసి అవసరార్థులైన రోగులకు కేవలం అతి తక్కువ ఫీజులతోనే అవసర వైద్య సేవలను అందజేస్తున్నారు. దీంతో పాటు తమ క్లినిక్ ఆధ్వర్యంలో దాదాపుగా ప్రతి శని,ఆదివారాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ రోగుల సేవలో తరిస్తున్న మనసున్న మనిషి తాను.

బెస్ట్..డాక్టర్ : మీ వరకు నిజమైన వైద్యులంటే ఎలా ఉండాలని ప్రశ్నిస్తే తాను ఒక్కటే చెబుతారు. నిరుపేద రోగులకు అవసర వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తూ, వారిలో ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, వారి ప్రాణ రక్షణకు తగిన భరోసానిచ్చే వారే నిజమైన వైద్యులంటారాయన.

నిరంతర..సేవకుడే : ఆరోగ్యపరమైన సలహాలు,సూచనల కోసం తనను ఎవ్వరైనా నేరుగా కలువవచ్చంటారాయన. తాను విధులు నిర్వర్తిస్తున్న కిమ్స్ హాస్పటల్ లో గానీ, లేదా

**తరువాయి బాగాము**

నగరంలోని స్థానిక నరసింహా రెడ్డి నగర్ లో ఉన్న తన ఎఫ్.ఎం.క్లినిక్ లో గానీ తనను కలిసి, తగిన చేయూతను పొందవచ్చంటారాయన. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 94417 70786లో నైనా సంప్రదించవచ్చంటోన్న తాను ఓ..ప్రజాహితైషి.

అభ్యుదయవాది : తాను నిస్సందేహంగా ఓ అభ్యుదయవాదే. మహిళలు ఉన్నత విద్యలను అభ్యసించి,ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకుని, ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే మహిళాభ్యుదయం సిద్ధిస్తుందనే ఉదారవాది తాను. అంతేనా ? అప్పులు,అవసరాల నేపథ్యంలో వగచి, బలవన్మరణాలకు పాల్పడితే అయినవారిని అనాథలు చేయడమే అవుతుందని అన్నదాతలకు హితవు పలికే తాను...ఓ మహిళాభ్యుదయవాది, మరో రైతన్నల పక్షపాతే. యువతకు..సందేశం : యువత పెద్దలను గౌరవిస్తూ,చిన్నారులను సమాదరిస్తూ,జీవితాన లక్ష్యాలను చేరుకునేందుకు శ్రమించి, సాధించి లక్ష్యసాధకులై,సమాజ సేవలో తరించాలనే భావన తనది. అంతే కాదు..కేవలం డైట్ కే ప్రాధాన్యమివ్వడంతో సరిపోదని, అందుకు తగిన వ్యాయామం చేయడమూ అవసరమేనంటారాయన. ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని సూచిస్తోన్న తాను...నేటి ఆధునిక యువతకు ఓ..మార్గదర్శి.

జీవితాశయం : నిరుపేద రోగులకు చేయూతనివ్వడం,



ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే తన జీవితాశయమంటోన్న తాను..నిస్సందేహంగా..ఓ..సేవాతత్పరుడే.







# ట్యాంకర్ ను ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

**- తప్పిన పెనుప్రమాదం - ఎగ్జిట్ డోర్ల నుంచి బయటపడిన ప్రయాణికులు**

మనగళం, జడ్చర్ల : మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. హైడ్రోక్లోరిన్ యాసిడ్ లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ ను వెనుక నుండి జగన్ ట్రావెల్ బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ట్యాంకర్ లోని కెమికల్ మంటలు అంటుకునేది కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 26 మంది ప్రయాణికులు ఉన్నారు. చిత్తూరు నుండి హైదరాబాద్ కు 26 మంది ప్రయాణికులతో బయలు దేరింది జగన్ ట్రావెల్ బస్సు. ఈ క్రమంలోనే జడ్చర్ల పట్టణం చేరుకోగానే మాచారం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ముందు వెళుతున్న హైడ్రోక్లోరిక్ యాసిడ్ ట్యాంకర్ ను వెనక నుండి జగన్ ట్రావెల్ బస్సు వేగంగా ఢీకొంది. దీంతో ట్యాంకర్ కెమికల్ లీకై రోడ్ మీద పడడంతో పొగలు కమ్ముకున్నాయి. వెంటనే తేరుకున్న బస్సు డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేశాడు. అందరూ ఎగ్జిట్ డోర్ల ద్వారా కిందికి దిగారు. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కెమికల్ లీకేజీ ద్వారా వస్తున్న పొగలను అదుపులోకి తెచ్చారు. విషయం తెలిసిన పట్టణ సీఐ కమలాకర్



ఘటనా స్థలానికి చేరుకొని ఇరువైపులా ట్రాఫిక్ ను నిలిపివేసి బస్సు ప్రమాద బాధితులను మరో వాహనంలో హైదరాబాద్ కు తరలించారు. ఘటనతో 44వ జాతీయ రహదారి పై ఇరువైపులా సుమారు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# పత్తి కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

మనగళం, గూడూరు : పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సీసీఐ అధికారులను ఆదేశించారు. సోమవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో ఉన్న మంజిత్ కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెసింగ్ యూనిట్‌లో సీసీఐ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అధికారులతోపాటు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పత్తి రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు పత్తిని బాగా ఆరబెట్టుకుని తీసుకురావాలని, పత్తి లో చెత్త లేకుండా చూసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ లో సచివాలయ సిబ్బంది తగిన సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పత్తి తీసుకొచ్చిన రైతులను వెనక్కు పంపవద్దని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, గూడూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్, సీసీఐ అధికారులు, రైతులు ఉన్నారు.



# జీపు జాతను జయప్రదంచేయాలని




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23,24 తేదీలలో చేపట్టనున్న జీపు జాతను జయప్రదంచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ మండల కార్యదర్శి హుస్సేనయ్య పిలుపునిచ్చారు. గురువారం కార్మిక కర్షక భవన్ నందు సీపీఎం కర్నూల్ మండల కమిటీ సమావేశం మండల నాయకులు రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కర్నూలు రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ నిర్మాణం చేపట్టి దాదాపు పదివేల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ పూర్తి చేయలేదన్నారు. అలాగే గొందిపర్ల, పశుపల గ్రామాలలో అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలు పట్టాలు ఇవ్వాలని అడుగుతున్నా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ.తాండ్రపాడు గ్రామంలో వరదల సందర్భంగా పట్టాలి ఇచ్చి నేటికి స్థలం చూపెట్టలేదన్నారు. ఆర్కే.దుద్యాల, బసవపురం గ్రామాలకు నేటికీ రోడ్డు సౌకర్యం లేదన్నారు. మేజర్ గ్రామపంచాయతీ అయినా ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నందనపల్లె, ఉల్చాల గ్రామాలలో స్మశానం సరిపోక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. అంబేద్కర్ నగర్ లో అనేక సంవత్సరాల క్రితమే ప్రభుత్వ స్థలంలో కొట్టాలెసుకున్న వారికి పట్టాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన వితంతువులు వృద్ధులు వికలాంగులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇస్తామని ప్రభుత్వం మాట ఇచ్చి నేటికి అమలు చేయకుండా ప్రజలు మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే రోడ్డు (ఆరులైన్) కోసం నాలుగు లైన్ల రోడ్డు కోసం భూములు త్యాగం చేసిన రైతులకు నేటికీ పరిహారం అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన పరిహారం సరిపోక ఆర్బిటేషన్ చేసుకున్న రైతులకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతుల పొలాలకు వెళ్లడానికి సర్వీస్ రోడ్లు వేయకుండా కల్వర్టులు నిర్మించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23,24 తేదీలలో సీపీఎం మండల కమిటీ చేపడుతున్న జీపు జాతర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల నాయకులు బాలపీర, శ్రీరాములు, నరసింహులు, బిసన్న పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల ప్రహారికి అక్రమంగా వేసిన బంకులను తొలగించాలి ఏఐఎస్ఎఫ్

మన గళం కోడుమూరు : కోడుమూరు మండల కేంద్రంలో ఉన్న జివిఆర్ జడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ కి వేసిన అక్రమ బంకులను తొలగించాలని ఈరోజు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో రాముడు సార్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ స్థానిక కోడుమూరు మండల కేంద్రంలో ఉన్న జివిఆర్ జడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు దాదాపు 1500 మంది మంది విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల ప్రహారికి అక్రమంగా ప్రైవేట్ బంకులు వేసుకొని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. విద్యార్థులు స్కూల్ లకు రావడానికి గాని స్కూల్ లు వదిలిన తర్వాత మరల తిరిగి ఇంటికి వెళ్ళడానికి గాని అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలల ముందు రోడ్డు రవాణా చాలా ఎక్కువగా ఉంటుంది. కావున విద్యార్థిని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తమరి దృష్టిలో ఉంచుకొని తక్షణమే పాఠశాలల ప్రహరీ గోడకు ఆనుకొని వేసినటువంటి అక్రమ బంకులను తక్షణమే తొలగించాలని వారు కోరారు. ఏఐఎస్ఎఫ్ విజ్ఞప్తి మేరకు మండల ఎంపీడీవో రాముడు స్పందిస్తూ %జూ=ణ% మంజుల పిలిచి మూడు నాలుగు రోజుల్లోపు సమస్య పరిష్కారం చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్.అల్తాఫ్ బాషా మండల నాయకులు మహేంద్ర పాండు తదితరులు పాల్గొన్నారు






# ఆరోగ్య..ప్రదాత



- మధ్య తరగతి కుటుంబాన జన్మించాడు
- ఉద్యోగ నేపథ్యమున్న ఇంట పెరిగాడు
- పెద్దల నుంచి నైతిక విలువలు,ఆదర్శ భావాలను పుణికి పుచ్చుకున్నాడు
- స్వతహాగా బాల్యం నుంచి మంచి చదువరే
- తాత,తండ్రిల ఆకాంక్షలకు విలువిచ్చాడు
- పవిత్రమైన వైద్య రంగాన రాణించాలని తపించాడు
- ఉన్నత విద్యలను అభ్యసించాడు
- వైద్య నిపుణుడిగ ఎదిగాడు
- రోగుల ప్రాణ రక్షకుదయ్యాడు
- ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తోన్న అభయ ప్రదాత
- వైద్య సేవల్లో కా(లే)దనక నిరంతరం కొనసాగుతోన్న నిజమైన వైద్యుడు
- సమాజ సేవలో తరించాలని యువతకు సూచిస్తున్న దిశా నిర్దేశకుడు
- నిరుపేద రోగుల సేవలో అనునిత్యం ముందుకు సాగడమే తన జీవితాశయమంటోన్న మానవతావాది నిగర్వి, నిరాడంబరుడు, సేవాతత్పరుడు, డాక్టర్ ఫాతిముల్లా నసీరుద్దిన్ అహ్మద్ జీవిత విజయ ప్రస్థానమిది.

(యస్.బి.నందకిషోర్, సీనియర్ జర్నలిస్ట్ మొబైల్ నెంబర్ : 80087 88416)

...అత్యవసర
వేళల్లో... అవసర..
వైద్యనిపుణుడు...
...సేవలు ...అమోఘం...
ఫీజు...నామమాత్రం...
...రోగుల మది
మె(న)చ్చిన...డాక్టర్...ఫీజు...
కేవలం రూ.50లే...









(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ""...అనుకున్నవన్నీ అనుకున్నట్లుగా జరిగితే..అస్సలది...జీవితమే కాదు,అనూహ్యామైనవీ, ఊహించని ఘటనల సమాహారమే, సమ్మిళితమే...జీవితమంటే...ఇది ఎవ్వరూ,ఎన్నటికీ కాదనలేని నగ్న సత్యం, పచ్చి నిజం. తన తాత తాను విద్యా,బుద్ధులు బోధించిన ఎందరెందరో విద్యార్థులు వైద్య నిపుణులుగ ఎదగడం కళ్లారా చూశారు. తన కుమారుడు సైతం అంతటి పవిత్రమైన వైద్య రంగాన కాలూని, రాణించాలని,అనుక్షణం తపించాడు. తన తండ్రి కోర్కెను ఈడేర్చాలని తన తండ్రి సైతం శ్రమించాడు. అయితే..తానొకటి తలిస్తే, దైవమొకటి తలచినట్లుగా..ఆ దిశగా తన యత్నం ఫలించలేదు. ఈ నేపథ్యంలో తన సంతానమైనా..తన తండ్రి ఆకాంక్షను, తన కోర్కెను ఈడేర్చాలని ఆశించాడు. తన ఆశను ఆయన కుమారుడు వమ్ము చేయలేదు. తమ కుటుంబ పెద్దల బలీయమైన ఆకాంక్షను నెరవేర్చి,కార్యసాధకుడై,కార్యరంగాన...తనదైన ముద్ర వేసి, మున్ముందుకు సాగుతున్నవిజేతగ నిలిచాడు. తానే..ముచ్చటగా మూడు పదుల వయసైనా దాటక ముందే అత్యవసర వైద్య సేవల రంగాన అవసర వైద్య నిపుణుడిగా విశేష పేరు,ప్రఖ్యాతులు గడించిన డాక్టర్. ఫాతిముల్లా నసీరుద్దిన్ అహ్మద్. తన జీవిత విజయ నేపథ్యంలోని పలు విశేషాల సమాహారం..మన గళం పాఠకులకు..ప్రత్యేకం...""

స్వగతం :

పూర్తి పేరు : ఫాతిముల్లా నసీరుద్దిన్ అహ్మద్

తల్లి,దండ్రులు : ఫాతిముల్లా పర్వాత్,ఫాతిముల్లా జియాఉద్దిన్ హమీద్

స్వస్థలం : కర్నూలు


పుట్టిన తేదీ : 17.05.1993.

కుటుంబ నేపథ్యం : వారిది మధ్య తరగతి కుటుంబం. తన తాత కర్నూలు నగరంలోని ఉస్మానియా కళాశాలలో ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి.గా పని చేసేవారు. నాన్న సివిల్ ఇంజనీర్ గా విధులు నిర్తర్తించేవారు. తన తల్లి కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన తండ్రికి తగిన సహాయ,సహకారాలను అందజేసేవారు. వారు తమ తల్లి,దండ్రులకు మొత్తం ఇద్దరు సంతానం. సంతానంలో తానే పెద్దవాడిగా జన్మించాడు. తన సోదరి పేరు సయిూదా, తాను సైతం వైద్య విద్యను అభ్యసించి, ఆప్తమాలజిస్ట్ గా కొనసాగుతూ రోగుల సేవలో తరిస్తున్నారు.

కుటుంబం : ఆ దంపతులకు నవంబర్ 3,2025న వివాహమైంది. తన జీవిత సహధర్మచారిణి పేరు మిస్బా, తాను సైతం ఉన్నత విద్యలను అభ్యసించి, కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన భర్తకు తగిన రీతిన చేదోడు,వాదోడుగ ఉంటున్నారు.

విద్యాభ్యాసం : తాను 1 నుంచి 6వ తరగతి దాకా కర్నూలు నగరంలోని స్థానిక సిస్టర్ స్టాన్సిలాస్ పాఠశాలలో చదివారు. 7వ తరగతి నుంచి 10 వ తరగతి దాకా నగరంలోని స్థానిక వెంకటరమణ కాలనీలో ఉన్న కేశవరెడ్డి విద్యా సంస్థల్లో చదివారు. ఇంటర్ విజయవాడలోని శ్రీ చైతన్యలో చదివారు. ఇక యం.బి.బి.యస్.కోర్సును కడపలో ని ఫాతిమా మెడికల్ కళాశాల నుంచి పూర్తి చేశారు.

మంచి..చదువరే : తాను స్వతహాగా బాల్యం నుంచి విద్యార్జనలో మంచి చదువరే. తరగతి గదుల్లో అన్నింటా, అందరిలోనూ ప్రథముడిగా ఉండేందుకు తాను ప్రాధాన్యమిచ్చేవారు. 7వ తరగతిలో తాను జిల్లా టాపర్. అంతే కాదు. షార్ట్ టర్మ్ కోచింగ్ తోనే అదీ,సైతం ప్రతి రోజు 4 నుంచి 6 గంటల మేర చదువుతూ ఫస్ట్ అటెంప్ట్ లోనే తాను యం.బి.బి.యస్.కోర్సులో ప్రవేశాన్ని పొందారు.



రుచి-అభిరుచి : తనకు మాంసాహారమంటే తగని మక్కువ. అలాగే స్వీట్లంటేనూ ఇష్టమే. ఇక అభిరుచుల విషయానికి వస్తే క్రీడలంటే మక్కువెక్కువ. క్రికెట్,ఫుట్ బాల్ అంటే ఇష్టం. అలాగే స్నేహితులతో తరచుగా ప్రయాణాలు చేయడం ఇష్టం. దీంతో పాటు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలను తరచుగా నిర్వహించడమూ అభిరుచే.

బాధ-ఆనందం : బాల్యంలో తన మిత్రుడు ప్రదీప్ ఓ ప్రమాదంలో మరణించడం తనను చాలా కలచివేసింది. ఓ విధంగా చెప్పాలంటే ఆ ఘటన తాలూకూ బాధ నుంచి చాలా కాలం తాను కోలుకోలేక పోయాడు. ఇక ఆనందించిన సందర్భాలంటే..తన కాన్వోగేషన్ అందుకున్న సమయాన తన తల్లి,దండ్రుల ఆనందం చూసి, తాను పొందిన సంతోషాన్ని వర్ణించలేనంటూరాయన.

సినిమాలు : చూస్తుంటారు. అయితే సమాయాభావం వల్ల ఎక్కువగా చూసేందుకు వీలుండదు.

న(మె)చ్చిన..నటీ,నటులు : ప్రత్యేకించి ఫలానా అని ఎవ్వరూ లేరు. అందరి సినిమాలు చూస్తుంటారు.

స్ఫూర్తి-ఆదర్శం : తన తాత ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి., తన తండ్రి సివిల్ ఇంజనీర్ ఇద్దరూ..తనకు స్ఫూర్తి-ఆదర్శం

వైద్యనిపుణుడిగా..ప్రస్థానం : తాను గతంలో అపోలో జుబ్లిహిల్స్ లో ఎమర్జెన్సీ మెడిసిన్ ఇన్ పి.జి.కోర్సు చేస్తున్నప్పుడు బిఎల్ఎస్ అండ్ ఏసిఎల్ఎస్..అంటే సి.పి.ఆర్. మీద అవగాహనా కార్యక్రమాల్లో భాగస్వామి అయ్యారు. ఎయిర్ పోర్టులు,పాఠశాలల్లో సిపిఆర్ పై అవగాహనా కార్యక్రమాలను నిరంతరాయంగా ఆయన నిర్వహిస్తున్నారు. అసలు గుండె ఆగిపోయిన సందర్భాల్లో కేవలం 6 నిమిషాల వ్యవధిలో రోగికి సిపిఆర్ చేసి, శ్వాస అందించగలిగితే రోగిని రక్షించాలని, ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే మరణాల సంఖ్య తగ్గుతుం దంటూరాయన. తాను గత రెండేళ్లుగా కర్నూలు నగర శివార్లలో ఉన్న కిమ్స్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ మెడికల్ కన్సల్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతే కాదు..గత రెండు నెలల కిందటే నగరంలోని స్థానిక నరసిం హారెడ్డి నగర్ లో ఎఫ్.ఎం.క్లినిక్

7 లో..



Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.